


## చెన్నపట్టణను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం - డికె.శివకుమార్

చెన్నపట్టణ (రామనగర జిల్లా ),అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి



ఈసారి ఉప ఎన్నికల్లో చెన్నపట్టణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సిపి.యోగేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి విధానసభకు పంపితే ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ సర్కారు మాదిరి నియోజకవర్గంగా అభివృద్ది చేస్తామని ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ చెప్పారు.ఆయన మంగళవారం చెన్నపట్టణ అసెంబ్లీ నియోజకవర్గంలోని బేవూరు జిల్లా పంచాయతీ సీటు పరిధిలోని గ్రామాల్లో సోదరుడు డికె.సురేష్‌తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.చెన్నపట్టణ తాలూకాకు కాంగ్రెస్ హయాంలోనే సాగునీటిని అందించామని చెప్పారు.తాలూకాలోని సర్వరుతువు రోడ్లను అభివృద్ది చేసి మెరుగైన రోడ్డు కనెక్టివిటి సౌకర్యాలను కల్పించామన్నారు.చెన్నపట్టణ తాలూకాలో 12వేల మందికి ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటునట్లు శివకుమార్ చెప్పారు.రెండుసార్లు ఇక్కడనుంచి గెలిచిన కుమారస్వామి ఈనియోజకవర్గం కోసం ఏమి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు.మైసూరు ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు చెన్నపట్టణను లింకుచేసి రవాణాసౌకర్యాలను మెరుగుపరచామని తెలిపారు.కాంగ్రెస్ సర్కారు అయిదు గ్యారంటీ పథకాల ద్వారా చెన్నపట్టణ తాలూకాలోని వేలాది మంది లబ్దిదారులకు సాయం అందిస్తోందన్నారు.సిపి.యోగేశ్వర్ రాకతో కాంగ్రెస్‌కు చెన్నపట్టణ నియోజకవర్గంలో మరింత బలం వచ్చిందన్నారు.డిసిఎం వెంట సిపి.యోగేశ్వర్ రామనగర జిల్లా ఇంఛార్జీమంత్రి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరునాడ కణ్మణి పునీత్ రాజ్‌కుమార్ 3వ పుణ్యస్మరణ కార్యక్రమంలో పోటెత్తిన అభిమానులు

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి


కంఠీరవ స్టూడియోలో పునీత్ సమాధిని సందర్శించిన అభిమానులు.

కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్‌కుమార్ వర్ధంతి ఉత్సవాన్ని అభిమానులు మంగళవారం బెంగళూరు కంఠీరవ స్టూడియో ఆవరణలో ఘనంగా ఆచరించారు.ఉదయం నుంచే గొరగుంటపాళ్య ప్రాంతానికి తరలివచ్చిన వేలాదిమంది అభిమానులు బారులుతీరి నిలబడి పునీత్ రాజ్ కుమార్ సమాధిని సందర్శించి గౌరవాన్ని సూచించారు.తమ అభిమానహీరో కనుమరుగై మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఆయనపట్ల అభిమానుల ప్రేమ ఇసుమంతమైన తగ్గలేదు.పునీత్ మళ్లీ కర్ణాటకలో జన్మించాలని కోరుకున్నారు.డాక్టర్ రాజ్‌కుమార్ కుటుంబీకులు రాఘవేంద్ర రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులు ఉదయమే కంఠీరవ స్టూడియో ప్రాంతానికి చేరుకుని పూజలు జరిపారు.డాక్టర్ శివరాజ్‌కుమార్ కుటుంబీకులు కూడా పునీత్ పుణ్యస్మరణ కార్యక్రమంలో హాజరయ్యారు.

## బన్నేరుఘట్ట నేషనల్ పార్కు ప్రాంతంలో అడవి ఏనుగును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

### - అటవీశాఖ సిబ్బందిచేత ఏనుగుకు చికిత్స

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు శివారులోని బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనం ఏరియాలో మంగళవారం ఉదయం ఒకచోట రోడ్డు పక్కన కూలబడిన అడవి ఏనుగు గురించిన సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది వైద్య బృందంతో తరలివెళ్లి గజరాజుకు చికిత్స అందించి అడవికి తరలించారు.ఇవాళవేకువ జామున పార్కు ప్రాంతంలో ఏనుగు కారిడార్ నుంచి అడవి ఏనుగు ఒకటి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని భారీ వాహనం ఏనుగును ఢీకొట్టింది.దీంతో ఒక్కసారిగా రోడ్డుపక్కన కూలబడిన ఏనుగును అక్కడే వదిలివేసి వాహనం డ్రయివరు ముందుకు వెళ్లిపోయాడు.ఆతరువాత చాలా సేపటి వరకు ఎవ్వరు ఆదారిలో ప్రయాణించలేదు.సుమారు 9.00గంటల ప్రాంతంలో ఒక మోటారు సైకిలిస్టు అదే దారిలో వస్తూ రోడ్డు పక్కన కూలబడిన ఏనుగు దుస్థితిని చూసి అటవీ అధికారులకు సమాచారం అందించాడు.వెంటనే నేషనల్‌పార్కు సిబ్బంది ఉరుకుల పరుగుల మీద ఏనుగు పడిఉన్న చోటకు వెళ్లి గజరాజుకు ప్రాథమిక చికిత్స చేసి ఆతరువాత అడవికి తరలించారు.

## బెంగళూరు కెఆర్‌పురం ప్రాంతంలో నిధులకు ఆశపడి పసిబిడ్డను బలిఇచ్చేందుకు సిద్దమైన దుండగుడు అరెస్టు

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరంలోని కృష్ణరాజపురం ఏరియాలో ఒక ఉన్మాది నిధులకోసం ఆశపడి కన్నబిడ్డను బలి ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు వెలుగు చూడటంతో నగర పోలీసులు దుండగుడిని అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదిఈశ్వరన్ అనే యువకుడు నాలుగు సంవత్సరాల కిందట ఒక యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.ఇతగాడిని ఎవ్వరో తలచెడగొట్టి కేరళ భూతారాధన కుట్టిసైతాన్ పూజలు జరిపి నరబలి ఇస్తే నిధులు లభిస్తాయని చెప్పటంతో ఇతడు తన బిడ్డను బలి ఇచ్చేందుకు భార్యతో తగువులాడాడు.దీంతో భర్త దుష్ట ఆలోచనల వలన కుటుంబానికి ముప్పు వాటిల్లిందని భయపడి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ ఫిర్యాదును పోలీసులు పరిగణించకపోవటంతో మంగళవారం సదరు గృహిణి నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా నగర కొత్వాల్ ఆదేశాల మేరకు పోలీసులు దుండగుడిని అరెస్టు చేశారు.మూఢనమ్మకాలు పసిపాపను బలితీసుకునే లోపే పోలీసులు జాగ్రత్తలు వహించటంతో ప్రమాదం తప్పింది.

## కన్నడహీరో దర్శన్‌కు వెన్నునొప్పికి చికిత్సకావాలా లేదా బెయిల్ కావాలో తేల్చాలి

### - లాయర్లను ప్రశ్నించిన కోర్టు జడ్జి

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

రేణుకాస్వామి హత్యకేసులో బళ్లారి జిల్లాజైల్లో రిమాండ్‌లో ఉన్న సినీహీరో దర్శన్ వెన్నునొప్పితో బాధపడుతుండటాన్ని గమనించిన కోర్టు మంగళవారం దర్శన్ లాయరును ఉద్దేశించి మాట్లాడుతూ నటుడు దర్శన్‌కు అత్యవసరంగా వెన్నునొప్పికి శస్త్ర చికిత్స చేయించుకోవాలా లేక బెయిల్ కావాలా అని సూటిగా ప్రశ్నించారు.అతడికి శస్త్రచికిత్స జరగాలంటే న్యాయవాది దీని గురించి అనుమతి పొందటానికి ప్రయత్నించాలని సూచించారు.ఏది ముఖ్యమైనదో తేల్చుకుని చెబితే ప్రాధాన్యత ఆధారంగా బెయిల్ గురించి ఆలోచించి తీర్పు ప్రకటిస్తామని న్యాయమూర్తి చెప్పారు.కేసును బుధవారానికి వాయిదా వేశారు.

## రిజర్వేషన్ల వర్గీకరణ గురించి ఏకసభ్యుడి కమిషన్ నివేదిక వచ్చేవరకు కొత్త నియామకాలు లేనట్టే -సిఎం


రిజర్వేషన్ల వర్గీకరణ గురించి సిఎం తీసుకున్న నిర్ణయం పట్ల సిఎంకు ధన్యవాదాలు తెలుపుతున్న మాదిగ సముదాయం నాయకులు.

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటకలో దళిత ఉద్యోగాల్లో రిజర్వేషన్లవర్గీకరణ గురించి సర్కారు కొత్తగా నియమించిన ఏక సభ్యుడి కమిషన్ నివేదిక వచ్చేవరకు సర్కారు శాఖల్లో నూతన ఉద్యోగులు నియామకాలపైన బ్రేకు వేస్తునట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన మంగళవారం తనను కలుసుకున్న మాదిగ సముదాయం సీనియర్ నాయకుల అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రిజర్వేషన్ల వర్గీకరణ గురించి రాజ్యసర్కార్లు తీర్మానం చేయవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటం దీనికి కేంద్రసర్కారుకూడా అంగీకారం తెలపటంతో కర్ణాటకలో రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగ సముదాయంకు జరిగిన అన్యాయం సరిచేస్తామని సిఎం చెప్పారు.ఇందుకు తగిన డేటాను సేకరించేందుకు సర్కారు ఏక సభ్యుడి కమిషన్ నియమించింది.ఈకమిషన్ మూడునెలల్లో నివేదిక ఇవ్వనుంది.అప్పటివరకు శాఖల్లో నూతన ఉద్యోగాల భర్తీ చేయబోమని సిఎం స్పష్టీకరించారు.సిఎం తీసుకున్న నిర్ణయం పట్ల కర్ణాటక కాంగ్రెస్‌పార్టీకు చెందిన మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ మాజీ రాజ్యసభ సభ్యులు ఎల్.హనుమంతయ్య మాట్లాడుతూ మాదిగ సముదాయం పాలిట సిఎం సిద్దరామయ్య అపర భగీరథుడు లాగా మాకు న్యాయం చేశారని కీర్తించారు.ఇన్నాళ్ల మా సముదాయానికి జరిగిన అన్యాయాన్ని సిద్దరామయ్య సర్కారు సరిచేస్తుందన్న నమ్మకం కలిగిందన్నారు.

## విజయేంద్ర పార్టీ అధ్యక్ష పదవీనుంచి దిగేవరకు నేను పార్టీ కార్యక్రమాలకు దూరం

### -రెబల్ నాయకుడు రమేష్ జారకిహోళి

గోకాక్ (బెళగావిజిల్లా ),అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి


మాజీ మంత్రి గోకాక్ ఎంఎల్ఏ రమేష్ జారకిహోళి.

బిజెపిపార్టీలోని సీనియర్లను పక్కనపెట్టి రాజకీయం నడుపుతున్న బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర పార్టీ అధ్యక్షపదవీకి రాజీనామా చేసే వరకు తాను ఎలాంటి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనబోనని పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటానని మాజీ మంత్రి బిజెపి రెబల్ ఎంఎల్ఏ రమేష్ జారకిహోళి మంగళవారం గోకాక్‌లో చెప్పారు.ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూ విజయేంద్ర బిజెపి అధ్యక్షుడు అయిన తరువాత సీనియర్లను పథకం ప్రకారం పక్కనపెట్టారని ఆరోపించారు.బెళగావి లోకసభ ఎన్నికల్లో అభ్యర్థిని ప్రకటించే ముందు తమను మాట మాత్రంగా అయినా సంప్రతించ లేదని ఆరోపించారు.ఛలో మైసూరు ఆందోళనలోను తమను పక్కనపెట్టాడని ఆరోపించారు.దసరా తరువాత తాము కూడలసంగమ నుంచి బళ్లారి వరకు పాదయాత్ర చేయాలని సంకల్పించితే దానికి అడ్డు పడ్డారని ఆరోపించారు.ఇపుడు రాజ్యంలో జరుగుతున్న మూడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లోను తమను ప్రచారం కోసం ఆహ్వానించ కుండా పక్షపాతం చూపారని ఆరోపించారు.విజయేంద్ర పార్టీ అధ్యక్షుడి గద్దె నుంచి దిగేవరకు తాను ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోనని తెలిపారు.

## బెంగళూరులో ముడా మాజీ కమిషనర్ నటేష్‌ను అరెస్టు చేసిన ఇడి అధికారులు

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

మైసూరు ముడా అక్రమాల కేసుకు సంబంధించి దర్యాప్తు జరుపుతున్న ఇడి అధికారులు మంగళవారం ముడా మాజీ కమిషనర్ నటేష్‌ను బెంగళూరులో అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముడా ద్వారా పలు సంవత్సరాలుగా జరిగిన అక్రమ సైట్ల పంపిణీలకు సంబంధించి కేసును తవ్వేకొద్దీ కొత్తకొత్త సంగతులు బయటపడుతున్నాయి.బిజెపి సర్కారు హయాంలో జరిగిన అక్రమ సైట్లపంపిణీకు సంబంధించి దర్యాప్తు జరుపుతున్న ఇడి గత రెండురోజులుగా ముడా మాజీ ఉన్నతాధికారుల నివాసాలపైన దాడులు కొనసాగించింది.మంగళవారం నటేష్ బెంగళూరు మల్లేశ్వరం నివాసంలో సోదాలు పూర్తిచేసిన తరువాత నటేష్‌ను అరెస్టు చేసింది.ముడా కేసుద్వారా ముఖ్యమంత్రి సిద్దరామయ్య చుట్టూ ఉచ్చు బిగించాలని చూస్తున్న ఇడి అధికారులు తమదైన శైలిలో దర్యాప్తు చేసి సాక్ష్యాల సేకరణలో మునిగిపోయింది.

## బెంగళూరు కనకపురరోడ్డులో రోడ్డు ప్రమాదం - మహిళ మృతి

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులోని కనకపుర రోడ్డులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనానికి వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న మహిళ మంజుళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.తలఘట్టపుర సంచారి పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీ డ్రయివరును అదుపులోనికి తీసుకున్నారు.

## వాణిజ్యపన్నులు వసూళ్లను చురుగ్గా చేయాలి

### - అధికారులకు సిఎం సూచనలు


బెంగళూరు విధానసౌధలో జరిగిన అధికారుల సమావేశంలో పాల్గొన్న సిఎం సిద్దరామయ్య.

బెంగళూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి

వాణిజ్యపన్నులశాఖ వచ్చే అయిదునెలలో నెలవారుగా కనీసం పదివేలకోట్ల రూపాయల పన్నులను వసూలు చేసి టార్గెట్లను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధికారులను ఆదేశించారు.ఆయన మంగళవారం బెంగళూరు విధానసౌధలో వాణిజ్యపన్నుల శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.వాణిజ్యపన్నులశాఖ ఈఏడాది అక్టోబరు వరకు అన్నిరకాల పన్నులను కలిపి 58773కోట్ల రూపాయలను వసూలు చేసింది.దీంట్లో చాలామటుకు జీఎస్టీ పన్నుల కింద జమ అవుతాయి.రాజ్యసర్కారుకు ఆదాయం తెచ్చే కెఎస్టీ ట్యాక్సుల వసూళ్లపైన కేంద్రీకరించి పనిచేయాలని కోరారు.ఒన్‌టైం సెటిల్‌మెంట్ కర సమాధాన్ యోజనద్వారా సర్కారుకు రెండువేల కోట్ల రూపాయల ఆదాయం చేకూరిందని తెలిపారు.ఎక్సైజ్‌శాఖ38525కోట్లకు గాను ఇప్పటివరకు 20237కోట్లు వసూలు చేసిందన్నారు.ఎక్సైజ్ శాఖ పన్నుల వసూళ్లలోను కేంద్రీకరించి పనిచేయాలని కోరారు.సమావేశంలో మంత్రులు ఆర్‌బి.తిమ్మాపుర,సర్కారు ముఖ్యకార్యదర్శి శాలిని రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురండి

### - వాణిజ్య విభాగం విద్యార్థుల ఫ్రెషర్స్‌డేలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త


ఫ్రెషర్స్‌డేలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

బాగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం బీకాం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. చదువులతల్లి సరస్వతిదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ద్దేశించి ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ప్రతిఒక్క విద్యార్థి పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.మస్తానయ్య, వాణిజ్య విభాగం అధ్యాపకులు నీలి వెంకటేశులు, సిరాజ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో బాణాసంచా విక్రయాలకు 9 మందికి లైసెన్సు

### -ఎస్.కె.ఉన్నత పాఠశాల క్రీడామైదనంలో దుకాణాల ఏర్పాటు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త


జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ ప్రాంతంలో బాణాసంచా విక్రయాలకు 9 మందికి లైసెన్సులు ఇవ్వడం జరిగిందని మండల తహశీల్దార్ ఎన్.మహబూబ్‌బాషా, అగ్నిమాపకశాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎ.భీమలింగయ్య తెలిపారు. లైసెన్సు పొందిన వ్యాపారులు పట్టణంలోని ఎస్.కె.ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. దుకాణాలు 29 నుండి 31వ తేదీ వరకు పెట్టుకోవడానికి మాత్రమే అనుమతి ఉందన్నారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకొంటున్నామని వివరించారు.

## విత్తన శుద్ధి చేసిన తరువాతే పప్పుశెనగను విత్తుకోండి

### -రైతులకు సూచించిన ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త


పప్పుశెనగ విత్తనం వేస్తున్న రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్

రబీ పంట కాలంలో పప్పు శెనగ పంట సాగు చేసుకునే రైతులు ట్రైకోడె ర్మా విరిడి అనే మందుతో విత్తన శుద్ధి చేసుకున్న తరువాతే విత్తనం వేసుకోవాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ, మండల వ్యవసాయాధికారి శుభకర్ సూచించారు. మంగళవారం వారు మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో పప్పుశెనగ విత్తుకొంటున్న రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎకరాకు 40 కేజీల విత్తనం విత్తుకోవాలని అంతకు మించి వేసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామంలో పెద్ద వెంకటరెడ్డి, బి.ఆదిలక్ష్మి అనే రైతుల మొక్కజొన్న పొలాల్లో 5 ఇంటు 5 మీటర్ల వ్యాసార్థంలో పంటను తొలగించి పంటకోత ప్రయోగం నిర్వహించి పంటను తూకంవేసి దిగుబడిను అంచనా వేశారు. రైతు పెద్ద వెంకటరెడ్డి పొలంలో నిర్వహించిన పంటకోత ప్రయోగంలో 12.1 కేజీలు, బి.ఆదిలక్ష్మి పొలంలో 13.4 కేజీలు దిగుబడి రాగా అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది చిక్కన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'పొదుపు ఎలా చేయాలి' అనే అంశంపై అవగాహన సదస్సు

### - ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ట్రిపుల్ ఈఈఈ విభాగాధిపతి వై.సురేష్‌బాబు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న వై.సురేష్‌బాబు

'పొదుపు ఎలా చేయాలి' అనే అంశంపై ఈనెల 30వ తేదీన బుధవారం మధ్యాన్నం 2 గంటలకు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరుగుతుందని కళాశాల ట్రిపుల్ ఈఈఈ విభాగాధిపతి వై.సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 31న ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. అవగాహన సదస్సులో వ్యక్తి అతి సులభంగా పొదుపు ఎలా చేయాలో తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యక్తి అభివృద్ధే దేశాభివృద్ధి అని వ్యక్తి శ్రేయస్సే దేశ శ్రేయస్సు అన్న నినాదంతో ఆర్థిక స్వావలంబన ఎలా సాధించాలో సవివరించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పొదుపు చేసిన డబ్బుతో విలువైన జీవితానికి సార్థకత ఏర్పడే సూచనలు తెలియజేస్తామన్నారు. ఈ సదస్సులో ఫైనాన్షియల్ స్కిల్స్, ఎంటర్‌ప్రైనర్షిప్ స్కిల్స్, చిన్న స్టార్ట్ అప్‌ల స్థాపన గూరి చ్చ చర్చించడం జరుగుతుందన్నారు. యువతీ యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాటుకాటుకు గురై మహిళ మృతి

అమరాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త


పాము కాటుకు గురైన మహిళ

మండలంలోని గౌడనకుంట గ్రామానికి చెందిన సిద్ధరామప్ప భార్య సుశీలమ్మ పాము కాటుకుగురై సోమవారం రాత్రి మృతి చెందింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 24న గురువారం పొలంలో కలుపు తీస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైనట్లు తక్షణం వైద్య చికిత్సల కోసం కర్ణాటక రాష్ట్రం తుమకూరులోని వినాయక ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త సిద్ధరామప్ప వికలాంగుడు కావడంతో ఆమె కుమారుడు ఉపాధి నిమిత్తం బెంగుళూరులో పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హంద్రీనీవా ఆధునీకరణకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త


హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

హంద్రీనీవా కాలువ ఆధునీకరణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నవంబర్‌లో పెట్టబోయే బడ్జెట్‌లో 2 వేల కోట్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్‌తో కలిసి గుంతకల్లు బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల వర్షం నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నా ప్రభుత్వాలు వాటిని వడిసిపట్టుకునే ప్రయత్నం చేయలేదన్నారు. తుంగభద్ర డ్యాం నుండి హెచ్ఎల్సి ద్వారా నీరు సక్రమంగా వస్తే గుంతకల్లు, ఆలూరు బ్రాంచ్ కెనాళ్లకు నీటి కేటాయింపు వాడుకునేందుకు అవకాశం వుంటుందన్నారు. అలాంటి పరిస్థితి లేనందున హంద్రీనీవా ద్వారా నీటిని పంపు చేయాల్సి వస్తుందన్నారు. అలాగే మల్యాల వద్ద పెట్టిన 12 పంపులు సక్రమంగా పరిచేసే పరిస్థితి లేదన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో హంద్రీనీవా కెనాల్ ద్వారా 6.4 లక్షల ఎకరాలకు సాగునీరు. 30 లక్షల మందికి తాగునీరు ఇవాల్సి వుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రతి రాజకీయపార్టీ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు ఇస్తామని ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఎల్సి కెనాల్‌ను రెండింతలు చేసి 6 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం వుండేలా పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, నాయకులు మల్లికార్జున, మండల కార్యదర్శి రాములరాయల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్‌కుమార్, శివమణి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పురస్కారాలు అందుకున్న రక్తదాతలు

గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త



జాతీయ పురస్కారాన్ని అందుకుంటున్న లెజెండ్ రంజాన్

యంగ్ ఇండియన్ జాతీయ సేవా పురస్కారాలను పట్టణానికి చెందిన రక్తదాతలు లెజెండ్ రంజాన్, రెడ్‌డ్రాప్ రోషన్‌లు సోమవారం రాత్రి హైదరాబాద్‌లో తెలంగాణ ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వారి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఫౌండర్ జెబి బాలు అధ్యక్షతన పలు రాష్ట్రాల్లో రక్తదానం చేస్తున్న వారికి హైదరాబాద్‌లోని సుందరయ్య తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ ఆడిటోరియంలో పురస్కారాలు అందచేశారు. వీరి సేవలను గుర్తించి అవార్డులను అందచేసినట్లు తెలిపారు.

## టిడిపి నేత మృతి - నివాళులు అర్పించిన మాజీ ఎంపి నిమ్మల

గోరంట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త


పార్థివ దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న నిమ్మల

గోరంట్ల మండలం శిరగంవాండ్లపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటరాముడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప, గోరంట్ల మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మాజీ కన్వీనర్ సుబ్రమణ్యం, గోరంట్ల వార్డు మెంబర్ లక్ష్మి, అగిశం నాగరాజు, దేవంగం శ్రీనివాసులు, రాంమోహన్, మందలపల్లి శంకర, స్థానిక తేదేపా నాయకులు వెంకటరాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సచివాలయం సిబ్బందికి నైపుణ్య, సర్వేపై శిక్షణ

అమరాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సచివాలయం సిబ్బందికి నైపుణ్య, వాటి సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపిడిఓ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలన అధికారి ఆరాధ్య, ఇఓఆర్‌డి నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో సచివాలయం పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తికి 83 అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఎంపిడిఓ తెలిపారు. ముఖ్యంగా కుటుంబంలో వివిధ నైపణ్యత కలిగిన వ్యక్తుల గుర్తింపు 15 నుండి 49 సంవత్సరాలలోపు వ్యక్తుల విద్యార్హత, తదితర అంశాలపై సమగ్ర సర్వేను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈరన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్పలు సర్వేపై శిక్షణ ఇచ్చారు.

## సైన్స్‌ఫేర్ జోనల్ స్థాయి పోటీల్లో గురుకులం విద్యార్థినుల ప్రతిభ

### -ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త


డోన్‌లో జరిగిన ఫ్యూచర్ ఆన్ సైన్స్ ఫేర్‌లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం విద్యార్థినుల దృశ్యాలు


కర్నూల్ జిల్లా డోన్‌లో సోమ, మంగళవారాల్లో జరిగిన ఫూచర్ ఆన్-2024 సైన్స్ ఫేర్ జోనల్ లెవెల్ పోటీల్లో ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం విద్యార్థినులు మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారని గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ తెలిపారు. జూనియర్స్ విభాగంలో ఇంపార్టెన్స్ ఆఫ్ ఫారెస్ట్ అనే అంశంలో విద్యార్థినులు బి.మైత్రి శరణ్య, బి.శ్రీరాగశ్రీలు ప్రదర్శించిన అంశం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సీనియర్స్ విభాగంలో హుమానిటీస్ అనే అంశంలో విద్యార్థినులు ఎం.మాన్యశ్రీ, ఎం.అమృతలక్ష్మి ప్రదర్శించిన అంశం ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులతోపాటు వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయినులు ఎన్.సునీత, కె.సుధారాణిలను ఈ సందర్భంగా వారు అభినందించారు.

06ATP27_06ATP27.qxd 29-10-2024 PM 10:49 Page 1



## కళ్ళ ముందరే మోసాలు జరుగుతున్నా చర్యలేవి..?!

**-తూతూ మంత్రంగా తనిఖీలతోనే సరిపెట్టుకున్న వైనం**

**-విమర్శలకు తావిస్తున్న తూనికలు, కొలతలశాఖ తీరు**

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తూకాల్లో కళ్ళ ముందరే మోసాలు జరుగుతున్నా తద్వారా ప్రజలు దోపిడికు గురవుతున్నా నిలువరించాల్సిన తూనికలు, కొలతలశాఖ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకోవడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండలో తూకాల్లో జరుగుతున్న మోసాన్ని వివరిస్తూ 'వార్త'లో ఈనెల 28న "కేజీ అంటే ఉరవకొండలో 850 గ్రాములే..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడిన విషయం తెలిసిందే. దీంతో మామూళ్ల మత్తులో ఉన్న తూనికలు, కొలతలశాఖ అధికారులు తేరుకొని సోమవారం ఉరవకొండలో తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతిఒక్క వ్యాపారులు తక్కెడలు, తూకం రాళ్ళకు సీల్లు వేయించుకోవాలని, తూకాల్లో మోసాలకు పాల్పడితే జరిమానా విధిస్తామంటూ హెచ్చరికలు జారీ చేసి తమ పని అయిపోయిందన్నట్టు వెల్లిపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని నూటికి 90శాతం దుకాణాలు, రోడ్ల పక్కన తోపుడు బండ్లపై వ్యాపారాలు, చికెన్, మటన్ దుకాణాల్లో తూకాల్లో భారీ వ్యత్యాసాలు స్పష్టంగా కళ్ళముందరే కనబడినా ఒక్క వ్యాపారిపై కూడా చర్యలు తీసుకోకుండా కేవలం హెచ్చరికతలతోనే సరిపెట్టుకోవడంపై తూనికలు, కొలతలశాఖ అధికారుల వైఖరిపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాము ఇంకెన్నాళ్ళు దోపిడికు గురికావాలని బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ఎక్కడ ఏ వస్తువు కొన్నా కేజీకు ఎంత లేదన్నా 150 నుంచి 200 గ్రాములు తక్కువ వస్తోందని ప్రశ్నిస్తే కొందరు వ్యాపారులు మేమింతే మీకు కష్టంగా ఉంటే మాతో కొనవద్దని చెబుతున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా రోడ్లపై జరిగే వ్యాపారాల్లోనే తూకాల్లో మోసాలు అధికంగా ఉంటున్నాయని వాటిని తూనికలు, కొలతలశాఖ అధికారులు ఎందుకు నిలువరించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. తక్కెలు, తూకం యంత్రాలకు, తూకం రాళ్ళకు సీళ్ల వేసి హెచ్చరికలు జారీ చేసినంత మాత్రనా మోసాలు ఆగిపోవని ఆకస్మికంగా తనిఖీలు చేసి తక్కువ తూకాలతో మోసాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అప్పుడే వ్యాపారుల్లో వినియోగదారులను మోసం చేయాలన్న ఆలోచన రాదని అంటున్నారు.

## గుండెపోటుతో తెలుగు తమ్ముడు మృతి

**- అండగా ఉంటామంటూ మంత్రి హామీ**

**-మృతి చెందిన వెంకటరాముడు మృతదేహానికి మంత్రి సవితమ్మ నివాళులు**

గోరంట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పార్థివ దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి



గుండెపోటుతో మృతి చెందిన వెంకటరాముడు (ఫైల్‌ఫోటో)

గోరంట్ల మండలం శిరగంవాండపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన వడ్డే వెంకటరాముడు మృతదేహానికి మంత్రి సవితమ్మతో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. గ్రామానికి చెందిన సీనియర్ తేదేపా కార్యకర్తల వెంకటరాముడు (65) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళికశాఖామంత్రి సవితమ్మ మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకుని మృతి చెందిన వడ్డే వెంకటరాముడు మృతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఏ కష్టం వచ్చినా అండా వుంటామని భరోసా కల్పించారు. మృతుని పెద్దకుమారుడు రమేష్, అతని కుటుంబసభ్యులకు మంత్రి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, సుబ్బారెడ్డి, వాల్మీకి సోమశేఖర్, బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు, గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేషస్పందన

గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఉద్యోగ నియామకపత్రాలను చూపుతున్న యువత

పట్టణంలోని శ్రీశంకరా నందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్న ఈ మేళాలో 200 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఇందులో 94 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉపాధి కల్పనే లక్ష్యంగా జాబ్‌మేళా నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ కెసి హరికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా మేనేజర్ పివి ప్రతాప్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మహేష్, కో ఆర్డినేటర్ శ్రావణి, కెరియర్ ప్రమోషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వరప్రసాద్, అధ్యాపకులు బసెట్టి కృష్ణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండెవైద్యశిబిరానికి విశేష స్పందన

**-ప్రారంభించిన మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి**

అమరాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గుండె గౌడ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత గుండె వైద్యశిబిరాన్ని టిడిపి మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. సరిహద్దులోని అమరాపురంలో ఇలాంటి వైద్యసేవలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ ఎన్.మురళికృష్ణ, డాక్టర్ గుండేగౌడ, డాక్టర్ వీరన్నగౌడ, డాక్టర్ అర్షద్, డాక్టర్ మధు, పునీత్‌కుమార్, హెకో టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ హేమ, తదితరులు పాల్గొని గుండె హాజరైన వారికి గుండె పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా ఈసిజి, ఎకో తదితర సేవలను అందించారు. అనంతరం గుండేగౌడ ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ గుండేగౌడ, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాల్మీకి సాధికారిత సభ్యుడు మంజునాథ, యువనాయకులు నాగోనపల్లి మంజునాథ్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘుయాదవ్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బంగారుపాళ్యం తిప్పేస్వామి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, బంగారప్ప నాగరాజు, గురుసిద్ధప్ప, హాలుకూరు నాగరాజు, ఐటిడిపి కార్యదర్శి రఘుయాదవ్, ప్రదీప్‌కుమార్, చంద్రశేఖర్‌గుప్త, ఎంపిటిసి ఓంకార్‌స్వామి, మాజీ ఎంపిటిసి లింగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కృష్ణమూర్తి, రవికుమార్, పరమేశ్వరప్ప, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి



పూజల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్‌సి

అమరాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని తమ్మడేపల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకల్లో మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి మంగళవారం పాల్గొని విశేషపూజ నిర్వహించారు. ఈసందర్భంగా వాల్మీకిసోదరులు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాజీ ఎంఎల్‌సి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడిచి సమాజానికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఒక కులానికో మతానికో వాల్మీకి అంకితం కాదని ప్రపంచానికి వాల్మీకి మహర్షి అంకితమన్నారు. వాల్మీకి సమాజాభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వాల్మీకి సంఘం సభ్యులు గుండప్ప, రఘు, హనుమంతరాయ, కార్యదర్శి నీరుగంటి శివానంద్, రాజు, నీరుగంటి హనుమంతరాయ, తదితరులు మాజీ ఎంఎల్‌సిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, నాగోనపల్లి మంజునాథ్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, గురుసిద్ధప్ప, టీచర్ తిప్పేస్వామి, శివలింగప్ప, నాగరాజు, మాజీ ఎంపిటిసి లింగరాజు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు చన్నప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

గుత్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

విద్యార్థుల సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం గుత్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, గుత్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలాజీ, ధను మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సందర్భంగా విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆకలి తీర్చాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పునఃప్రారంభించాలని, పెండింగ్‌లో వున్న డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి విద్యార్థులకు రియింబర్స్‌మెంట్, వసతిదీవెన నిధులు విడుదల చేయాలని, ఫీజు రియింబర్స్‌మెంట్ 2100 కోట్లు, వసతి దీవెన 1400కోట్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే త్వరలోనే పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దార్ లలితకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, మధు, మనోజ్, పవన్, సతీష్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తి రైల్వేస్టేషన్‌కు మహర్దశ

గుత్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



గుత్తి రైల్వేజంక్షన్ (ఫైల్‌ఫోటో)

దక్షిణమధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ప్రాముఖ్యత పొందిన గుత్తి రైల్వే జంక్షన్‌కు మహర్దశ పట్టనుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీం మేరకు కేంద్ర ప్రభుత్వం రైల్వే బోర్డు 53 స్టేషన్లను అభివృద్ధి పరచాలని నిర్ణయించింది. ఈ మేరకు గుత్తి రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం 10.81 కోట్ల రూపాయలను కేటాయించింది. స్టేషన్‌లో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి, ప్రయాణికుల వసతి సౌకర్యాలు, అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేయనున్నారు.

## ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య గణన సర్వే

**- ఎంపిడిఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**

**- హాజరైన స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అడిషనల్ మేనేజర్ చైతన్య**

గోరంట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండల వ్యాప్తంగా గ్రామాల్లో నైపుణ్యం వున్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వ నిర్దేశించిన వాటిలో ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నైపుణ్య గణన కార్యక్రమాలపై ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు నైపుణ్య గణన జిల్లా అదనపు మేనేజర్ చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందితో ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి నైపుణ్యత గణనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపిడిఓ నరేంద్రకుమార్, చైతన్యలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ మొదటి వారం నుండి నైపుణ్యత గణన కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఈ సర్వేలో నైపుణ్యం ఉండి ఉద్యోగాలు రాని వారిని అలాగే యూనిట్ బేస్ కింద వ్యాపారాలపై అవగాహన వున్న నిరుద్యోగులను గుర్తించి శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు వున్న వారి వివరాలు ఈ సర్వే ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ నైపుణ్య గణన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## రామగిరి మండల కేంద్రంలో మత్స్యకారుల పాలకవర్గ ఎన్నిక

రామగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



నూతన మత్స్యకారుల పాలకవర్గం సభ్యులు

జిల్లా మత్స్య సంఘం అధ్యక్షులు ఎం.నాగేంద్ర ఎఫ్‌డిఓ శంకరయ్య, విఎఫ్ఎ భార్గవిల ఆధ్వర్యంలో పాలక వర్గం ఎన్నిక జరిగింది. మత్స్యకారుల అధ్యక్షులుగా ఎన్నికైన ఎం.గోవర్ధన్, కార్యదర్శిగా బెస్తనారాయణ, ఉపాధ్యక్షులుగా కుమ్మర వన్నూరప్ప, మరో ఆరు మందిని డైరెక్టర్లుగా నియమించారు.

## తేదేపా సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి

**- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి**

గుడిబండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర ఇశ డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామ పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ.. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సభ్యత్వం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శ్రీనాథ్‌మూర్తి, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, బూదిపల్లి జయరామప్ప, మాజీ ఎంపిటిసిలు వెంకటేష్, భోజరాజు, వైస్ సర్పంచు నాగేంద్ర, బంగెప్ప, భీమేష్, తదితర జమ్మలబండ గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని గొందిపల్లికి చెందిన గొల్ల వెంకటేష్ (36) అనే వ్యక్తి మంగళవారం పురుగులమందుసేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారకస్థితిలో వున్న అతన్ని స్థానిక చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు వెనక్కి ఇచ్చిన ఉపాధ్యాయుడు

మడకశిర టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రొళ్ల మండల పరిధిలోని కాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నుంచి సేకరించిన ట్యాబ్‌లను ఉపాధ్యాయులు వెనక్కి ఇచ్చారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ట్యాబ్‌లకు ఇతర సిమ్‌లను వాడుతుండడం వల్ల ఆ ట్యాబ్‌లో గేమ్‌లు సినిమాలు ఇతరాత్ర దృశ్యాలను చూస్తున్నారని పసిగట్టిన ఉపాధ్యాయులు ప్రభుత్వం విద్యారు ్థలకు అందించిన ట్యాబ్‌లను వెనక్కి తీసుకొని పాఠశాలలో భద్ర పరచడానికి ప్రయత్నించగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉప సర్పంచు రాజు, వైకాపా నాయకులు లోకేష్, బసవరాజు, ప్రధానోపాధ్యాయులపై గోడవలకు వెళ్లడంతో విషయం తెలుసుకున్న ఎంఇఓ శ్రీధర్ సదరు పాఠశాల ప్రధానోపాధ్యాఉలతో మాట్లాడి ట్యాబ్‌లను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.

## నైపుణ్యాభివృద్ధి గణనపై ప్రత్యేక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయం ఉద్యోగులతో నైపుణ్యాభివృద్ధి గణనకు సంబంధించి ఎంపిడిఓ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి గణనపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని విఆర్ఓలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, హార్టికల్చర్, అగ్రికల్చర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## మద్యం తాగి వచ్చాడని భార్య అన్నం పెట్ట లేదు

**- అన్నం పెట్టనందుకు ఉరివేసుకుని ఆత్మహత్య**



ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన విజయ్ (32) మద్యం సేవించి తరచూ భార్యతో గొడవపడేవాడని, మద్యం తాగి భార్యను అన్నం పెట్టమని అడిగినందుకు భార్య అన్నం పెట్టలేదు. అన్నం పెట్టలేదని కలత చెంది నందరాజనపల్లి సమీపంలో విజయ్ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. తరచూ మద్యం తాగడం, భార్యను ఇబ్బంది పెట్టడం అతని మనస్థితి కూడా సరిగా లేకపోవడం తదతర కారణాల వల్ల జీవితంపై విరక్తి చెందిన ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల సర్వసభ్య సమావేశం

బెలుగుప్ప, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలస్థాయి అధికారులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. రాని వారికి మెమోలు ఇవ్వాలని ఎంపిపి పెద్దన్న అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్, రబి సీజన్‌లో ఈ క్రాపింగ్ బుక్ చేసుకోవాలని, 2019 సంవత్సరం పిఎం కిసాన్ చేసిన పట్టా పాసుపుస్తకాలకు పిఎం కిసాన్ డబ్బులు పడవని తెలిపారు. ఈ రబీ సీజన్‌లో పప్పు శనగకు సంబంధించిన మందులను ఫెర్టిలైజర్ స షాపువారు బయో అనే ప్రైవేట్ విధానంతో రైతులకు అంటగడుతున్నారని, లైసెన్సులు ఉన్న వారికి మాత్రమే ఎరువులు అమ్మాలని తెలియజేశారు. మండల స్థాయిలో సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆశావర్కర్లకు, పంచాయితీ కార్యదర్శిలకు మెడికల్ ఆఫీసర్ కార్తిక్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. అనంతరం అందులో భాగంగా జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకున్న వారు అర్ధభాగంలో నిలబడిన చోటమరల ఇల్లు నిర్మించుకోవాలని కొంత మంది ఇల్లు స్థలాలు ఇచ్చినా కూడా పునాదులు కూడా వేయకుండా జగనన్న కాలనీల్లో ఖాళీ స్థలాలు ఏర్పడటం వల్ల వారు వెంటనే ఇండ్లను నిర్మించుకోవాలని తహశీల్దారు శర్మిల వచ్చిన అధికారులకు తెలియజేశారు. గంగవరం క్లస్టర్‌కు సంబంధించిన సూపర్ వైజర్ అరుణకు మెమోను ఇవ్వాలని ఎంపిపి పెద్దన్న తెలియజేశారు. అనంతరం మండలంలో అందరూ అధికారులు సచివాలయంలో, రెవెన్యూకు సంబంధించి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రోడ్డు రవాణా శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌డిఓ నాగేశ్వర శాస్త్రి, వ్యవసాయ అధికారి పృత్యుసాగర్, మండల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద తిప్పయ్య, మల్లికార్జున, సునీల్‌కుమార్, వెంకటనాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

**- జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి**

**- తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు**



రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

రాయదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథున ప్రారంభించాలని, పెండిగ్‌లో ఉన్న వసతి దీవెన, విద్యా దీవెన విడుదల చేయాలని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శులు ఓతురు పరమేష్, రాష్ట్ర కమిటి సభ్యులు బంగి శివలు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి రెవెన్యూసిబ్బందికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన వారు మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనిరింగ్, బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్‌మెంట్ దాదాపుగా రూ.3,480కోట్లు పెండింగ్‌లో ఉందని, నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో అధికారంలోకి వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికే 2024-2025విద్యా సంవత్సరం ప్రారంభమైందని, 1,3,5సెమిస్టర్‌లకు పరీక్ష పీజులు కట్టాలని, యూనివర్శిటి నుంచి సర్కిల్ వచ్చిందని, ఇప్పటికీ కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్‌లో ఉన్న మొత్తం డబ్బులు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తోందన్నారు. కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదని, డబ్బు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండిగ్‌లలో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపటన్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి తహసీల్దార్‌పనితీరు సరైనది కాదనని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికైనా స్పందించాలని లేని పక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వలి, గౌతమ్, ఆరవింద్, జీవన్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కణేకల్లు కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రం అందజేత



జిల్లా ఎస్పీ జదీష్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందకుంటున్న కానిస్టేబుల్ సూర్యనారాయణ

కణేకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

కణేకల్లు పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణకు మంగళవారం జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కణేకల్లు మండలంలో వివిధ గ్రామాల ప్రజలకు సంబంధించిన దాదాపు 10వేల ఫోన్లు పోగొట్టుకున్న వాటిని రికవరీ చేసి ప్రజలకు అందించడంలో సూర్యనారాయణ పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అబినందించారన్నారు. దీంతో ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ద్వారా మంజూరైన ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ సూర్యనారాయణను స్థానిక ఎస్సైతో పాటు తోటి సిబ్బంది ఘనంగా అభినందించారు.

## టపాసుల విక్రయదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి -డిఎస్పీ వెంకటేశ్వర్లు



టపాసుల దుకాణాలను పరిశీలిస్తున్న డిఎస్పీ వెంకటేశ్వర్లు

పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

టపాసుల విక్రయదారులు తగినజాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పీ వెంకటేశ్వర్లు అమ్మకం దారులను హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో టపాసుల విక్రయ కేంద్రాలు పరిశీలించి అమ్మకం దారులకు తగిన సూచనలు ఇచ్చారు. విద్యుత్ తీగలు అమరకంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా దుకాణంలో ఫైర్ సేఫ్టీ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్ సీఐ రాఘవన్, ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి హేమర్ త్రో పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బెలుగుప్ప, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలో నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాలాజీ బి.కిరణ్‌కుమార్ హేమర్ త్రోలో రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం వల్ల పవర్ లిఫ్టింగ్‌లో బి.అభిరామ్ కూడా ఎంపికైనట్లు పిడి టీచర్ అమర్‌నాథ్‌తెలిపారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాడు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో జూనియర్ కాలేజీలో హేమర్‌త్రోలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన బి.కిరణ్‌కుమార్‌ను, శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయిలో ఈనెల నవంబర్ 2, 3 తేదీల్లో హాజరవుతారని, పవర్ లిఫ్టింగ్‌లో అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రతిభ చూపడం వల్ల రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఇతను కూడా శ్రీకాకుళంలోకి వెళ్తున్నారని ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు.

05ATP29_05ATP29.qxd 29-10-2024 PM 10:50 Page 1



## ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతో పాటు ప్రాణాలు నిలబెట్టడం మా కర్తవ్యం

- డిఎస్‌పి శివనారాయణస్వామి



పట్టణ సిఐకి పూలబొకేను అందజేస్తున్న ఎస్ఐలు గోపి, మగ్బుల్



రక్తదానం చేస్తున్న యువకులు

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతోపాటు ప్రాణాలు నిలబెట్టడం మా కర్తవ్యం అని కదిరి డిఎస్పీ శివనారాయణ స్వామి పట్టణ సిఐ డివి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్పూర్తితో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు, వివిధ మండలాలకు చెందిన యువకులు రక్తదానం చేశారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో రక్తదాన శిభిరాన్ని పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి, సిఐలు మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలు, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతియేటా అక్టోబర్ 21 నుంచి 31వ తేది వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే పోలీసులు దైనందిన సేవలలో భాగంగా వినియోగించే ఆయుధాలు, పరికరాలను ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన చేశామన్నారు. రక్తదాన కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించామని, రక్తదానంచేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ కల్పించడమే అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకమవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతోరక్తదానం చేసి ప్రాణాలు కాపాడటమే అదృష్టంగా భావించాలన్నారు. నేపథ్యంలో రక్తదానంచేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ హుస్సేన్, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, మగ్బుల్, గోపి, నరసింహుడు, బాబ్‌జాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు (బాలికల విభాగం)లో ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, డిగ్రీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహచార్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హ్యాండ్‌బాల్ పోటీలలో జిల్లా జట్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వివిధ మండలాల నుంచి 50 మందికిపైగా క్రీడాకారిణిలు సెలక్షన్ ట్రైల్స్‌లో పాల్గొన్నారని వీరిలో జిల్లా జట్టుకు ఎంపిక చేశామన్నారు. జిల్లా జట్టులో నక్షత్ర, నందిని, మాధవి, బ్యూలా, ఝాన్సీ, సభాఖానం, ఛాందిని, సబ్రిన్, అఫ్రిన్, ప్రణిత, సమీర, సాయిరిషిత, స్వప్న, అర్చన, గౌతమి, షర్మిల్, స్టాండ్ బాయ్స్ గర్ల్స్ రేష్మ, సాయిప్రియ, యువరాణి, సాహితలను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

## గ్రామంలోని సచివాలయంలో అందని వైద్యం

- ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు చూసి వెను తిరుగుతున్న గ్రామస్తులు



ఖాళీగా దర్శనమిస్తున్న వైద్య సేవా కేంద్రంలోని కుర్చీలు

**నంబులపూలకుంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ఆ ఉప ఆరోగ్య కేంద్రంలో ఒక స్టాపు నర్సు ఏర్పాటు చేసి వారి ద్వారా ఆ గ్రామాలలో ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు అందుబాటులో తేవడం కోసం ఆ సిబ్బంది నిర్వహణ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాలని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ రోజు మండల పరిధిలోని పెడబల్లి పంచాయితీలో ఉండే ఉప ఆరోగ్య కేంద్రం కుర్చీలు తప్ప సంబంధిత సిబ్బంది లేకపోవడంతో కొద్ది మంది రోగులు జ్వరంతో బాధపడి వైద్య సేవలు కోసం రావడం జరిగింది. సిబ్బంది లేకపోవడంతో మండల కేంద్రానికి వైద్య సేవలు కోసం వెళ్లడం జరిగింది. పెడబల్లి ఉండే ఉప కేంద్రం ఎప్పుడు చూసినా విధులకు సక్రమంగా రాకపోవడం ఖాళీ కుర్చీని తెలిసిపోవడం జరిగింది. సంబంధిత అధికారులు ఉప ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆ గ్రామ ప్రజలందరికీ వైద్య సేవలు అందరికీ అందేటట్లు చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణా కార్యక్రమం

**నంబులపూలకుంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

నంబుల పూలకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన (స్కిల్ ఏనుమరేషన్)పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని అందరూ అనగా 15 సంవత్సరం నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారి నైపుణ్య వివరాలు ఈ గణన ద్వారా సేకరిస్తారు దీని ఆధారంగా నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశము శిక్షణలో ఎంపిడిఓ, ఆఓఆర్‌డి, టిఓటిలు పాల్గొన్నారు.

## సచివాలయానికి తాళం..

**నంబులపూలకుంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

మండల పరిధిలో ఉండే పెడబలి మంగళవారం మధ్యాహ్నం 11 గంటల 50 నిమిషాలకి సచివలయానికి తాళం వేయడం జరిగింది. ఒక ప్రభుత్వ కార్యాలయానికి సెలవు దినం తప్ప మిగతా రోజు కూడా తాళం వేయకూడదు కానీ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఒకరు కూడా లేకుండా సచివాలయంకు తాళం వేయడం వలన ఆ గ్రామ ప్రజలు సచివాలయ సేవలు కొరకు రావడంతో సచివాలయం తాళం వేయడంతో తిరిగి ఇంటికి వెళ్లడం జరిగింది. మండల కేంద్రంలో చివర ప్రాంతంలో ఈ సచివాలయం ఉండటం వల్ల సంబంధిత అధికారులు పర్యవేక్షణ పరిశీలన తనిఖీలు తూతు మంత్రంగా వ్యవహరించడం వలన సచివాలయ సిబ్బంది వారి ఇష్టారాజ్యంగా విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి సచివాలయం సచివాలయ సిబ్బంది పనితీరుని పరిశీలించి వారి మీద చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గౌనిపల్లి బీసి హాస్టల్‌లో మౌళిక వసతులు కల్పించాలి



ఎంపిడీఓకు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని గౌనిపల్లి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో మౌళిక వసతులు కల్పించాలని బిజెపి మండల అధ్యక్షుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడీఓ రాబర్ట్ విల్సన్‌కు వినతిపత్రం ఇచ్చారు. బీసీ హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ లేక రాత్రి వేళలో విషసర్పాలు ప్రవేశించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. డ్రైనేజి సౌకర్యం లేకపోవడంతో మురుగు నీరు హాస్టల్ సమీపంలో ఉండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. దీంతో రోగాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉందన్నారు. హాస్టల్ నుంచి మెయిన్ రోడ్డు వరకూ గుంతల మయంగా మారిందని సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. సోమావతి నది ప్రవహిస్తే సున్నంపల్లి వంతెన కూలిపోతోందని, పటిష్టమైన భారీ వంతెన నిర్మించాలని ఎంపీడీఓను కోరారు. పై విషయాలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరుకు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరికృష్ణ, ఆశ్వర్థప్ప, యూత్ సెక్రటరీ నరేష్ బాబు, మోహన్‌బాబు, నీలకంఠరెడ్డి, ఆష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యగణనపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

స్థానిక ఎంపిడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిడీఓ రాబర్ట్ విల్సన్ నైపుణ్యగణనపై సచివాలయ సిబ్బందికి అవగాహన కలిగించారు. సచివాలయ సిబ్బంది మ్యాపింగ్ చేయబడిన ప్రాంతాలలో అన్ని ఇళ్లను సందర్శించి 15-59 సంవత్సరాల లోపు వారి యొక్క విద్యాఅర్హతలు, వృత్తికి సంబంధించిన వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ సర్వే ద్వారా వారి యొక్క విద్యాఅర్హతల ఆధారంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగఅవకాశాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఈ సేర్వే నవంబర్ 30లోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఓఆర్డీ కేశవరెడ్డి, ఏఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో వ్యక్తి పై కేసు నమోదు

**తలుపుల,అక్టోబర్29,ప్రభాతవార్త:**

మదనపల్లిలో నివాసం ఉంటూ తనకల్లు మండలంలో పనిచేసి ఉపాధ్యాయురాలు గతంలో నాడు నేడు పనుల విషయంలో అవకతవకలు చేసినారని జిల్లా విద్యాశాఖాదికారి ఆమెను సస్పెండ్ చేశారు.క్రిష్ణారెడ్డి (డి,కె.బాబు)నాకు రాజకీయంగా పలుకుబడి ఉందని తమ సస్పెన్షన్‌ను ఎత్తివేయిస్తానని నమ్మించి ఆమె వద్ద నుంచి 8లక్షలు తీసుకొని మోసం చేయడంతో,విషయం తెలుసుకున్న ఆమె తన డబ్బు వెనక్కి ఇవ్వాలని అడగగా తలుపులలోని తన ఆఫీసు పిలిపించుకొని కత్తితో చంపుతానని బెదిరించి 5లక్షలు నగదు 2లక్షలకు ప్రాంసరీనోట్ వ్రాయిచుకొని బెదిరించడంతో ఆమె తలుపుల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు స్టేషన్ నందు 308(4),308(5) బి,యన్,యస్ గా పై ఆదికారుల సూచనల మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పై అదికారుల సూచనల మేరకు ఎస్,ఐ దర్యాప్తు ప్రారంభించి ముద్దాయి కోసం గాలిస్తుండగా తలుపుల గ్రామ శివార్లలోని ఆంజనేయస్వామి గుడ్డి వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి 2లక్షలు నగదు 2 ప్రాంసరీ నోట్లను,ఫిర్యాదిని బెదిరించడానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకొన్నట్లు తెలిపారు.గతంలో ఇతనిపై ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు.గతంలో రైస్ పుల్లింగ్ పేరుతో చాలామందికి మాయమాటలు చెప్పి మోసాలు చేసి అమాయక ప్రజల ను ంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉన్నట్లు తెలిపారు.

## శుద్ధి చేసిన తాగునీటిని అందించండి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు మంగళవారం ఎంపిడిఓ మునియప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు బిల్లూరు నుండి కావేరి ఫ్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ పేరుతో క్వాలిటీ సర్టిఫికెట్ లేని నీటిని ప్రభుత్వ అనుమతి లేకుండా అమడగూరులో ప్రజలకు నాశిరకం నీటిని బిందె 10 నుండి 15 రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ నీటిని ఫుడ్ఇన్‌స్పెక్టర్ ల్యాబ్‌కు పంపి పరీక్షలు జరిపి ఆ నీటిని కర్ణాటక నుండి ఆంధ్రకు రానివ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా, అమడగూరు మండల రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ.రామచంద్ర, సత్యప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వలిమా కార్యక్రమాలకు హాజరైన రమేష్‌రెడ్డి



వరునితో రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పట్టణంలోని పుట్లూరురోడ్డులో వున్న పద్మావతి, సత్యసాయి ఫంక్షన్‌హాళ్లలో మంగళవారం జరిగిన వలిమా కార్యక్రమాలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## కౌన్సిల్ సమావేశం వాయిదా

- కమిషనర్ ప్రమోద్‌కుమార్

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



కమిషనర్ ప్రమోద్‌కుమార్

పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈ నెల 30వ తేది నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని తిరిగి నవంబర్ 1న నిర్వహజంచబడునని పురపాలక సంఘ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ అందుబాటులో లేనందువల్ల కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ పర్సన్ అనుమతితో నవంబర్ 1వ తేదిన శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడునని కౌన్సిలర్లు, కౌన్సిల్ సమావేశానికి అందరూ తప్పక హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## గ్రామ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం చేయకూడదు

- సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి లక్ష్మిదేవి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**శెట్టూరు. అక్టోబర్ 29 ప్రభాతవార్త**

గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపిపి లక్ష్మిదేవి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి డిఎల్‌డిఓ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో గత సమావేశానికి సంబంధించిన వినతులపై వాటి పరిష్కారాల వివరాలను అడిగి చర్చించారు. అందులో భాగంగా పలు గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని, గత సమావేశంలోనే సభ దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటి వరకు నూతన ప్రభుత్వం కూడా పరిష్కరించలేదని ఎంపిటిసి సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. పాడి రైతుల కోసం మినీ గోకుళాలు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన సమాచారం గ్రామాల్లో తెలియజేయ లేదన్నారు. ఒక వర్గానికి మాత్రమే సమాచారం ఇచ్చి దరఖాస్తు చేయించారన్నారు. రైతులు దరఖాస్తు చేస్తే రైతులకు సమాచారం లేకుండా వాటిని అధికారులు తొలగించారని ఉపాధిహామీ, పశు శాఖ అధికారులను సభ్యులు నిలదీశారు. సర్పంచులకు బిల్లులు పెట్టడం లేదు. సమావేశంకు హాజరైన గ్రామ సర్పంచులు గత ఆరు నెలలుగా గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి పనులకు, తాగునీటి సమస్య పరిష్కార పనులకు బిల్లులు చెల్లించకుండా అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డగిస్తున్నారని వైఎస్ఆర్‌సిపి సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా పోతే గ్రామాల్లో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని వారు అధికారులను ప్రశ్నించారు. మా సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చెవులకుష్టప్ప, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురాంరావు, ఏడిఎ ఎల్లప్ప, తాసిల్దార్ ఈశ్వరయ్యశెట్టి, సర్పంచులు కుమార్, తీన్మార్ తిమ్మరాజు, సత్యనారాయణరెడ్డి, ఈరన్న, వెంకటేషులు, ప్రకాష్, పాలయ్య, విరుపాక్షి, చిట్టెమ్మ, గంగన్న, నాగరాజు, ఎంపిటిసిలు, లింగప్ప, నాగమణి, నరసింహులు, పవిత్ర, అన్ని శాఖల నుంచి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## యల్లనూరులో బిజెపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేయిస్తున్న బిజెపి నాయకులు

**యల్లనూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ నమోదు కార్యక్రమం శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ వెన్నపూస గంగా రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నపూస రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు తీసుకుని దేశ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధిక మందితో సభ్యత్వ నమోదు చేయించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ బిజెపి బిజెవైఏంఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



నిందితులతో పోలీసు సిబ్బంది

**పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పెనుకొండ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమందేపల్లి మండలం నల్లగొండ్రాయపల్లి గ్రామ సమీపంలో జాతీయరహదారిపై పుట్పపర్తి జిల్లా ఎస్‌టిఎఫ్ స్క్వాడ్ జరిపిన దాడులలో కర్ణాటక మద్యంను పట్టుకున్నారు. మంగళవారం జాతీయ రహదారిపై సోదాలు చేయగా కర్ణాటకలోని మధుగిరి తాలూకాలోని కొడిగెనహళ్లికి చెందిన గిరీష్ స్కోడా కారులో మండల కేంద్రమైన సోమందేపల్లికి 864 హైవార్డ్స్ టెట్రాపాకెట్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో రామాంజి అరెస్టు చేసినట్లు ఎక్సైజ్‌పోలీసులు తెలిపారు. అక్రమ మ ద్యంతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకిని గిరీష్, రామాంజిలను అరెస్టు చేసి స్థానిక మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రయాణికులకు ఏపిఎస్ ఆర్టీసి ప్రకటన

**నల్లచెరువు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

కదిరి నుండి చింతామణి మీదుగా బెంగళూరు మెజిస్టిక్ పోవు సర్వీసులు ఉదయం 5.30గంటలకు కదిరి నల్లచెరువు, తనకల్లు, ములకలచెరువు, చింతామణి మీదుగా బెంగళూరుకి సర్వీసులు పునఃప్రారంభించడమైందని డిపోమేనేజర్ మైనుద్దీన్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ సౌకర్యాన్ని కదిరి పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ వినియోగించుకోవాలని డిపిమేనేజర్‌తో పాటు అసిస్టెంట్ మేనేజర్ హరిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దలు ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు కౌన్సిల్ సమావేశం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కమీషనర్ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## తహసీల్దార్ కార్యాలయంలో పెత్తనమంతా ముగ్గురి విఆర్‌ఓలదే




**తనకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

తనకల్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పెత్తనం మొత్తం ముగ్గురు గ్రామ రెవెన్యూ అధికారులదేనని మండల వ్యాప్తంగా ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఏ చిన్న పనికావాలన్నా సకాలంలో తమకు ఎటువంటి ధ్రువపత్రం కావాలన్నా, కేవలం వారి ముగ్గురి ద్వారానే జరుగుతున్నట్లు మండల వ్యాప్తంగా ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. తహసీల్దారు కూడా వారు ముగ్గురికి ప్రాధాన్యతనిస్తూ మిగతా గ్రామ రెవెన్యూ అధికారులను పట్టించుకోవడం లేదని, కేవలం వారు ముగ్గురు మాత్రమే తహసీల్దార్‌కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని, ప్రతి గ్రామంలోనూ ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో సుమారు 7మంది గ్రామ రెవెన్యూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఎక్కువ శాతం గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేసూనత రెవెన్యూ అధికారులుగా పదోన్నతి పొందిన వారే వీరిలో చాలా మందికి రెవెన్యూ శాఖపై పట్టు ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో పొలం తగాదాలు, సమస్య మీద వారికి మంచి అవగాహన కలిగి ఉంటుంది. కానీ తనకు అన్ని విధాల సహకరించే గ్రామ రెవెన్యూ అధికారులకు మాత్రం పెద్దపీట వేస్తూ మిగతా వారిని చులకనగా చూస్తూ వారిని పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసం అని గ్రామాలలో అనుకుంటున్నారు. ఈ కార్యాలయంలోని విఆర్‌ఓలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక తన కను సన్నలలో మెలిగే వారికి మాత్రం రెండు మూడు గ్రామ పంచాయితీలను కట్టబెట్టి మిగిలిన వారికి మొండి చేయి చూపడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. క్లిష్టమైన పరిస్థితులలో ఎటువంటి సమస్యనైనా కేవలం ముగ్గురికి మాత్రం పెద్ద పీట వేయడం ఎంతవరకు సబబని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల వ్యాప్తంగా స్మశాన వాటికల కోసం స్థల సమీకరణ చేయమని ఎమ్మెల్యే ఆదేశించినా కూడా మండల కేంద్రానికి సమీపాన ఉన్న స్థలాన్ని గుర్తించలేకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శమని, అనేక మంది స్మశాన వాటికల కోసం స్థలం కేటాయించడం కోసం ఎదురుచూస్తున్న తహసీల్దార్ కార్యాలయం నుండి మాత్రం ఎటువంటి స్పందన లేదు. గతంలో పలు దినపత్రికలో కథనం ప్రచురించినా కూడా ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ తక్షణమే స్పందించి అన్ని గ్రామ పంచాయితీలలో స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు లేనిచో పై అధికారులకు విన్నవించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలనీ వారు కోరారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం విద్యార్థులు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం శైలజా, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అశోక్‌కుమార్-అండర్14, టేబుల్‌టెన్నిస్ నవంబర్ 8, 9 తేదీల్లో నంద్యాలకు, మధుసూధన్ అండర్-17 టేబుల్ టెన్నిస్ నవంబర్ 2, 3 తేదీలలో నంద్యాల, సాయికుమార్ అండర్ 17 నెట్‌బాల్ నవంబర్ 7, 8 తేదీలలో నెల్లూరు జిల్లా ఆత్మకూరులో, శశిధర్ అండర్ 14 బాస్కెట్‌బాల్ నవంబర్ 1, 2 తేదీలలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర తదితరులు అభినందించారు.

## విజేతలకు బహుమతులు అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సిఐ, ఎస్ఐలు

**గుడిబండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గుడిబండ పోలీసులు పాఠశాల, కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు సిఐ రాజకుమార్, ఎస్ఐ ముని ప్రతాప్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహజంచడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ చంద్రశేఖర్, ఆదిశేఖర్, మల్లికార్జున, వెంకటేష్, మహ్మద్ రఫీ, పాతన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టపాసుల విక్రయాల్లో నిబంధనలు తప్పక పాటించాలి

- జిల్లా ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



టపాసులు విక్రయించే వారు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్నహెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ, దీపావళి పండుగ జరుపుకునే సమయంలో ఎంత కాంతి,ఆనందాన్ని ఇస్తుందో, అనుకోని ప్రమాదాలు జరిగితే అంతే విషాదం తెచ్చిపెడుతుందన్నారు. కావున ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో కళ్ళు, చెవులు, శరీరం కాపాడుకునే విషయంలో అన్నిజాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీసు, సంబంధిత శాఖల నుండి లైసెన్స్ పొందిన వారు మాత్రమే టపాసులు విక్రయించాలని, ప్రతి షాపుకు మధ్య దూరంతప్పనిసరిగా పాటించాలని, టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆనందోత్సాహాలతో దీపావళి పండుగజరుపుకోవాలని ఎస్‌పి సూచించారు.

